క్లుప్తంగా

టిఫిన్ బైఠక్‌లో ఎంపీ



బాల్కొండ: ముప్కాల్ ఆర్యవైశ్య భవన్‌లో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన టిఫిన్ బైఠాక్‌లో నిజామబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఆయన టిఫిన్ ఆరగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం ఆయనను సన్మానించారు. నాయకులు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, గడ్డం సంతోష్‌రెడ్డి, పద్మ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలి



పెర్కిట్(ఆర్మూర్): రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అర్వింద్ గెలుపు కోసం కృషి చేయాలని బీజేపీ ఆలూర్ మండల ప్రభారి కలిగోట గంగాధర్ పిలుపునిచ్చారు. ఆలూర్‌లో శనివారం పార్టీ పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలను బూత్‌స్థాయిలో కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. 18న జగిత్యాలలో నిర్వహించే ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు గిరీష్, మల్లయ్య, హరీష్, సురేష్‌గౌడ్, రమేష్, రాజేష్, భరత్, అర్జిత్, రూప్‌సింగ్, మహేష్, యాదగిరి, పోశెట్టి ఉన్నారు.

మందకృష్ణ మాదిగతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం



పెర్కిట్(ఆర్మూర్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజక వర్గ ఇన్‌చార్జీ మైలారం బాలు అన్నారు. మామిడిపల్లిలో శనివారం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చిన బీజేపీకి మద్దతుగా ఉండి పార్టీ అభ్యర్థి అర్వింద్‌ను గెలిపించుకోవాలన్నారు. నాయకులు చేపూరిశ్యామ్, నాగం శ్రీనివాస్, పద్మ, సందీప్, బాబురావు, అభినవ్, తరుణ్, బన్నీ, మనోహర్, సూర్య, గణేష్, రమణ, నితిన్, మున్న, నితీష్ పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



మాక్లూర్: గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను మాజీ మంత్రి, ప్రస్తుత బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి తన పదవిని అడ్డంపెట్టుకుని దారిమళ్లించాడని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈమేరకు శనివారం వారు మండలంలోని అడవి మామిడిపల్లిలో నిర్మాణం అవుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జివద్ద ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచాల దినేష్ మాట్లాడుతూ.. కేవలం బీఆర్ఎస్ నాయకుల వల్లే అడవి మామిడిపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం జరిగిందన్నారు. గంగోనే సంతోష్, రాజు, వినోద్, మల్లారెడ్డి, ప్రసాద్‌గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

గ్రోమోర్ సెంటర్ తనిఖీ



రుద్రూర్: కోటగిరిలోని మన గ్రోమోర్ సెంటర్‌ను శనివారం బాన్సువాడ ఏడీఏ వీరస్వామి తనిఖీ చేశారు. గ్రోమోర్ సెంటర్‌లో తమకు కావాల్సిన విత్తనాలు ఇవ్వకుండా మరో విత్తనాలు అంటగట్టారని బాధిత రైతులు శుక్రవారం ఆందోళన చేశారు. ఈనేపథ్యంలో ఏడీఏ సెంటర్‌ను తనిఖీ చేసి, వివరాలు తెలుసుకున్నారు. సీడ్ కంపెని యాజమాన్యానికి ఫోన్‌లో మాట్లాడి, సోమవారం పూర్తి వివరాలతో రావాల్సిందిగా ఆదేశించారు. అనంతరం పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. ఏవో శ్రీనివాస్ రావ్, ఏఈవోలు గౌస్, సందీప్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

బోధన్‌రూరల్(బోధన్): మహిళలు, విద్యార్థినులు చట్టాలపై అవగాహన ఉండాలని ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (వర్డ్) బోధన్ మండల కమ్యూనిటీ కో ఆర్డినేటర్ కూర చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని కల్దుర్కి గ్రామంలో శనివారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్టాలు, పలు అంశాలపై అవగాహన కల్పించారు. జీపీ కార్యదర్శి సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

కాలువల మరమ్మతులపై దృష్టి

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- జన్నెపల్లిలో మాటు కాలువకు మరమ్మతులు ప్రారంభం



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



నవీపేట మండలంలోని జన్నెపల్లి మాటు కాలువను పరిశీలిస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవీపేట: నిజాం కాలంలో నిర్మించిన సాగునీటి కాలువలపై ప్రత్యేక దృష్టిసారించినట్లు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని జన్నెపల్లి మాటు కాలువల మరమ్మతులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేళ్ల పాలన సాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి వనరులపై నిర్లక్ష్యం చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ జన్నెపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని ఏం చేశారని ప్రశ్నించారు. సాగునీటి లభ్యత గల ప్రాంతాలలో నీటిని స్టోరేజీ చేసుకుని పంటల సాగుకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2వేల ఎకరాలకు సాగునీరందించే జన్నెపల్లి మాటు కాలువ పూర్వ వైభవానికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నాయకులు సాయరెడ్డి, మహిపాల్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, గోపాల్, ప్రదీప్‌రావ్, పెద్దన్న, గంగాధర్, రాజు, సంజీవ్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక..

లింగాపూర్, నిజాంపూర్ గ్రామాలకు చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అంజాగౌడ్, శ్రీను, బేగరిరెడ్డి, పోశెట్టి, సాయిలు, ఒడ్డెన్న, నాగన్న, నర్సయ్య, పోతన్న తదితరులు ఉన్నారు.

మెరుగైనవిద్య అందించేందుకు కృషి..

ఎడపల్లి(బోధన్): ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఏఆర్పీ క్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి అమెరికాలో స్థిరపడ్డ పూర్వ విద్యార్థి ఎడమకంటి కృష్ణారెడ్డి రూ.లక్ష వ్యయంతో గణిత శాస్త్ర ల్యాబ్‌ను ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే ప్రారంభించారు. కృష్ణారెడ్డి తల్లిదండ్రులు తిరుపతమ్మ, వెంకట్‌రెడ్డిలను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, గ్రామస్తులు సన్మానించారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. జెడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత యాదవ్, పులి శ్రీనివాస్, హెచ్ఎం రమేష్, మాజీ సర్పంచ్ అలేఖ్య మహేష్‌గౌడ్, ఉన్నారు.

కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు

- బాల్కొండలో ఆగని అక్రమార్కుల దందా
- పట్టించుకోని అధికారులు



బాల్కొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. భూకబ్జాదారులకు జాగా కనిపిస్తే చాలు యథేచ్ఛగా పాగా వేస్తు అంతా భూంఫట్ చేస్తున్నారు. బాల్కొండలో ఓవైపు సర్వే నంబరు 1333లో ప్రభుత్వ భూమిపై సర్వే నిర్వహిస్తుండగానే పక్కనే ఉన్న 1329,1330, 1331, సర్వేనంబర్లలో గల భూముల్లో నిర్మాణాలు చేపడుతునే ఉన్నారు. అంతే కాకుండ 1333లో కూడ నిర్మాణాలు ఆపలేదు. ఈ సర్వేనంబరులోనే 3ఎకరాల వరకు ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఆరోపణలు ఉన్నాయి. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రాథమికంగా 12ప్లాట్లు ప్రభుత్వ భూమిలోనే ఏర్పాటు చేసినట్లు సర్వే తేలినట్లు సమాచారం. సర్వే చేపట్టాలని సర్వేయర్ల బృందం ఏర్పాటు చేసింది. కానీ సర్వే జరుగుతున్న తీరుపై ఉన్నతాధికారులు ఎలాంటి పర్యవేక్షణ చేపట్టడం లేదు.

డాక్యుమెంట్ ఒక చోట.. నిర్మాణం మరోచోట

భూ కబ్జాదారులు తెలివిగా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారు. ఒక సర్వే నంబరులో డాక్యుమెంట్ తయారు చేసుకుని, మరొక సర్వే నంబరు స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్మాణాలు పూర్తయిన తరువాత ఎవరూ ఏమీ చేయాలేయరనే భావన యథేచ్ఛగా పనులు చేపడుతున్నారు. బాల్కొండలోని సఫిల్ కట్ట నుంచి ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాల వరకుకూడ అంతా కూడ డాక్యుమెంట్‌లో ఒక సర్వే నంబరు, నిర్మాణం మరో సర్వే నంబరులో ఉంది. ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములపై లోతుగా విచారణ చేపడితే భూ భాగోతాలు బయటపడుతాయని స్థానికులు చర్చించుకుంటున్నారు.

ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలి





నందిపేట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు.. ఆర్మూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని, వెంటనే ఆమెను విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఆయా మండలకేంద్రాలు, గ్రామాల్లో పీఎం మోదీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేశారు. అలాగే పలు గ్రామాల్లో రోడ్లపై బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈసందర్భంగా పలువు నాయకులు మాట్లాడుతూ.. కవితను వెంటనే విడుదల చేయాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.





నవీపేటలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.. బోధన్ పట్టణంలో..

పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తా

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

మాక్లూర్: పార్టీలకు అతీతంగా ఉండి నియోజకవర్గ ప్రజలను అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన, జెడ్పీ చైర్మన్ విఠల్‌రావుతో కలిసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన వంతుగా చేయాల్సిన అభివృద్ధిని చేసి చూపిస్తానన్నారు. జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలతో ప్రజలు లబ్ధిపొందాలన్నారు. ఎంపీపీ మాస్త ప్రభాకర్, కార్పొరేటర్ రాయ్‌సింగ్, ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో క్రాంతి, తహసీల్దార్ మహ్మద్ షబ్బీర్, రాజు పాల్గొన్నారు.

బ్రిడ్జికి మరమ్మతులు చేయిస్తాం..

నవీపేట: మండలంలోని నాళేశ్వర్–నందిపేట మండలంలోని తల్వేద గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జికి మరమ్మతులు చేయిస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఆయన బ్రిడ్జిని పరిశీలించారు. డొంకేశ్వర్ నుంచి నాళేశ్వర్‌కు రోడ్డును మంజూరు చేసినట్లు వెల్లడించారు. మాజీ సర్పంచ్ ధ్యాగసరిన్, గంగాధర్, చిన్న భీమారెడ్డి, గణేష్, దేవిదాస్ సుధాకర్, భూషన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మోర్తాడ్/భీమ్‌గల్: మోర్తాడ్ మాజీ ఎంపీపీ కల్లేరు చిన్నయ్య, బడా భీమ్‌గల్ ఎంజీతండా సర్పంచ్ రమేష్, పల్లికొండ బీఆర్ఎస్ కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ పార్టీ కండువాలు కప్పి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. తెలంగాణ సీడ్స్ సర్టిఫికేషన్ అండ్ ఆర్గానిక్ డైరెక్టర్ సంజీవ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సింగిరెడ్డి రాజేశ్వర్, మోర్తాడ్ వ్యవసాయ సంఘ అధ్యక్షుడు కొండా శివకుమార్, సుంకేట్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బొదిరె స్వామి, జేజే నర్సయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని పలు బాధిత కుటుంబాలను శనివారం ముత్యాల సునీల్‌రెడ్డి పరామర్శించారు. మాజీ ఎంపీపీ జక్క రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సంక్షిప్తం

భూమిపూజ



కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌లో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులకు శనివారం స్థానిక అధికారులు భూమిపూజ చేశారు. జీపీ కార్యదర్శి నరేందర్, టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్‌యాదవ్, సుంకెట రవి, తిప్పిరెడ్డి శ్రీను, తక్కూరి దేవేందర్, బోనగిరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని నికాల్‌పూర్‌లో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశరం భూమేశ్‌రెడ్డి ప్రారంభించారు. భీమ్ నాయక్, సుమన్, పంచాయతీ కార్యదర్శి రాము, తదితరులున్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



పెర్కిట్(ఆర్మూర్): చేపూర్ క్షత్రియ పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నిర్వాహకులు అల్జాపూర్ వీరేంద్ర, జయంత్, అక్షయ్, పరీక్షిత్ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు



మాక్లూర్: మండలంలోని ముత్యంపల్లి, ఒడ్డేట్‌పల్లి గ్రామాల్లో శనివారం మండల పశువైద్యాధికారులు కిరణ్‌దేశ్‌పాండే, ఉమా సహేర్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. మాజీ సర్పంచ్ బదుగు సత్యం, పడాల శ్రీను, సిబ్బంది గంగాజమున, వినిత, ఆహ్మద్‌పాషా, శ్రీనివాస్, గంగాధర్, లక్ష్మి, పుష్ప, మహేశ్వరీ ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా రవి కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆస్పత్రి వైద్యులు ఆయనకు పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. వైద్యులు నాగరాజు, ప్రవీణ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

రుద్రూర్ ఎస్సైగా అప్పారావ్



రుద్రూర్: రుద్రూర్ ఎస్సైగా అప్పారావ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ ఐదో టౌన్ నుంచి ఆయన బదిలీపై రుద్రూర్ వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై మహేందర్ సెలవులో ఉన్నారు.

ఆర్మూర్ మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్‌కు సన్మానం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్మున్నును శనివారం జమియతే ఉలేమా హింద్ సభ్యులు సన్మానించారు. మైనారిటీ కౌన్సిలర్లు, సభ్యులు పాల్గొన్నారు.

ముప్కాల్ తహసీల్దార్‌కు..

బాల్కొండ: ముప్కాల్ తహసీల్దార్ వనజ రాణిని శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. ముస్కు రాజేశ్వర్, కట్ట మహేష్, డీటీ శ్రీకాంత్, పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు..



డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్‌లో స్వాగతం తోరణం వద్ద శనివారం రోడ్డు విస్తరణ పనులను సర్వ సమాజ్ కమిటీ సభ్యులు ప్రారంభించారు. కమాన్ వద్ద రోడ్డు ఇరుకుగా మారడంతో ప్రమాదాలు నివారించడానికి సొంత ఖర్చుతో పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బీజేపీకి అండగా ఉండాలి



ఎడపల్లి: యావత్ మాదిగ జాతి బీజేపీకి అండగా ఉండి ఇందూర్ గడ్డపై మరోసారి బీజేపీ జెండా ఎగురవేయాలని ఎంఎస్‌పీ నిజామాబాద్ జిల్లా సీనియర్ నాయకుడు డల్లా సురేష్ మహాజన్ పేర్కొన్నారు. ఎడపల్లిలో శనివారం నిర్వహించిన బోధన్ నియోజకవర్గ సదస్సులో ఆయన మాట్లాడారు. మాదిగ జాతిని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని కోరారు. గంగాధర్, సావిత్రి, మారుతీ, తాడెప్ అభిరామ్, బషాల్ల సాయిలు, గోపి, బండారి పోష్షెట్టి, మోహన్, పకీరా జాదవ్, కొండ్రా పాండు, నాలేశ్వర్ కిషన్, దుపల్లి సంజీవ్, కుమార్, రవి, చంద్రన్న, తదితరులు ఉన్నారు.

నియామకం



రుద్రూర్: కోటగిరికి చెందిన కాపు గాండ్ల శ్రీనివాస్ బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ కో కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈమేరకు శ్రీనివాస్‌కు నియామకపత్రాన్ని శనివారం కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణతార అందజేశారు.

మహిళల రక్షణకే షీటీం



బాల్కొండ: మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసమే షీటీంలు ఉన్నాయని, ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే వెంటనే తమకు సమాచారం అందించాలని షీటీం కానిస్టేబుళ్లు విఘ్నేష్, సుమతి అన్నారు. ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం వారు విద్యార్థులకు షీటీంపై అవగాహన కల్పించారు. ఆపదకు గురైనపుడు డయల్100, లేదంటే 87126 59795కి ఫోన్ చేయాలన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. హెచ్ఎం గంగారాం, ఉపాధ్యాయులు, ఉన్నారు.

పౌష్టికాహారం అందించాలి



బాల్కొండ: బాలింతలకు, పిల్లలకు, గర్భిణులకు నిత్యం పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి అన్నారు. మండలంలోని కిసాన్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ పక్షం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమన్నారు. గర్భిణులు, బాలింతలు రక్త హీనత లేకుండ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోషకాహార ప్రతిజ్ఞ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు హాల్ టికెట్లు ఆపొద్దు..



ఆర్మూర్/బాల్కొండ: స్కూల్ ఫీజులు కట్టలేని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష హాల్ టికెట్లను ఆపవద్దని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్ సూచించారు. పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా కార్యాలయంలోని కుమార్ నారాయణ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్కొండలో నిర్వహించిన సమావేశంలో ఏరియా ప్రధాన కార్యదర్శి నిఖిల్ మాట్లాడారు. పాఠశాలల యాజమాన్యాలు వేధింపులకు గురిచేస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నిఖిల్, మహేష్, రవి పాల్గొన్నారు.

రేపటి నుంచి పది పరీక్షలు.

ఆర్మూర్‌టౌన్/బాల్కొండ: పదోతరగతి విద్యార్థులకు ఈనెల 18 నుంచి పరీక్షలు ప్రారంభ మవుతున్నాయని ఆర్మూర్, ఉమ్మడి బాల్కొండ ఎంఈవోలు రాజగంగారాం, రాజేశ్వర్ శనివారం తెలిపారు. ఆర్మూర్ మండలంలో మొత్తం 18 పరీక్షకేంద్రాలు ఉండగా, ఉమ్మడి బాల్కొండ మండలంలో 8 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని వారు సూచించారు.

ఆధ్యాత్మికం..

ఉత్సవాలకు ముస్తాబైన శ్రీవారి ఆలయం



బాల్కొండ: మండలంలోని వన్నెల్(బి) గ్రామంలో గల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం వార్షికోత్సవాలకు ముస్తాబైంది. నేటి నుంచి నిర్వహించే వేడుకలకు వీడీసీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

హనుమాన్ స్వాములకు అన్నదానం

బోధన్‌రూరల్(బోధన్): పట్టణంలోని నడిఊరు హనుమాన్ ఆలయంలో శనివారం హనుమాన్ స్వాములకు అన్నదానం (భిక్ష) నిర్వహించారు. అంతకుముందు ఆలయ ప్రధాన అర్చకులు ఉదయ్ మహారాజ్ ఆధ్వర్యంలో హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి శనివారం ఆలయం వద్ద అన్నదానం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

నవీపేట: మండలంలోని అనంతగిరి గ్రామంలో జిల్లా కేంద్రంలోని ఎస్‌వీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. ఏడు రోజుల పాటు ఈ శిబిరం గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేయనున్నట్లు జీపీ ప్రత్యేక అధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. ప్రిన్సిపాల్ అంబోజి హరిప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

సమాచారం..

నేడు కుటుంబ నియంత్రణ శిబిరం

ఆర్మూర్‌టౌన్: పెర్కిట్‌లోని ఎంజే ఆస్పత్రి ఆవరణలో ఆదివారం ఉదయం 10గంటలకు చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మధుశేఖర్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుటుంబ నియంత్రణ శిబిరం నిర్వహించనున్నారు. అలాగే మల్టీ స్పెషాలిటీ హెల్త్‌చెకప్ క్యాంపు ఏర్పాటు చేశారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మధుశేఖర్ కోరారు.

20న తైబజార్ వేలం

వేల్పూర్: వేల్పూర్ గ్రామ పంచాయతీలో ఈనెల 20న తైబజార్ వేలం నిర్వహించనున్నట్లు జీపీ కార్యదర్శి వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు అదేరోజు ఉదయం రూ. 25వేలు డిపాజిట్ చెల్లించి, వేలంలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	బులెట్ (తెలుగు) - 10.25
	సైతాన్ (హిందీ) - 1.15, 7.00
	బాబు (తెలుగు) - 4.15
	ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 10.00
స్క్రీన్-2 –	గామి (తెలుగు) - 12.00, 3.10, 6.20, 9.30
స్క్రీన్-3 –	భీమా (తెలుగు) - 12.30, 3.35, 6.40, 9.45